

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర | సంపుటి : 01 | సంచిక : 243 | హైదరాబాద్ 8-12 - 2024 | పేజీలు : 4 | వెల రూ.6/-




# పండగలా..! ఉత్సాహంగా పేరెంట్-టీచర్ మీటింగ్

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో సందడి వాతావరణం


ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు గులాబీ ఇచ్చి ఆహ్వానం. ఆహ్వానితులకు పూలు చల్లి వందనం. తల్లులకు ముగ్గుల పోటీలు. తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీ. విద్యార్థుల తల్లిదండ్రులతో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారుల మమేకం. పిల్లలతో కలిసి అంతా సహపంక్తి భోజనాలు. ఇవీ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ సందర్భంగా పాఠశాలల్లో కనిపించిన దృశ్యాలు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఉత్సాహంగా.. పండుగ వాతావరణంలో జరిగాయి. 2 లో



## విద్య ద్వారా సామాజిక మార్పు : మంత్రి లోకేష్

### త్వరలో మెగా డీఎస్సీ..
### రాజకీయాలకు దూరంగా విద్యా వ్యవస్థ..
### నాలుగేళ్లలో అన్ని పాఠశాలలను 4స్టార్ రేటింగ్..
### చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం.

బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. పిల్లలు, తల్లిదండ్రులను చూసిన తర్వాత తనకు స్కూల్ డేస్ గుర్తుకు వచ్చాయిని చెప్పారు. 'పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం' అని అన్నారు. వివరాలు 2 లో




## భారత్‌ను అస్థిరపరిచే కుట్ర

### జర్నలిస్టులు, రాహుల్‌తో కలిసి అమెరికా విదేశాంగశాఖ కుతంత్రం
### అగ్రరాజ్యంపై బీజేపీ విమర్శలు

**ఈ వ్యాఖ్యలు సరికాదు: అమెరికా**

న్యూఢిల్లీ, డిసెంబరు 7: అమెరికా విదేశాంగ శాఖపై బీజేపీ నిప్పులు చెరిగింది. భారతదేశాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని విమర్శలు గుప్పించింది. పరిశోధనాత్మక జర్నలిస్టులు సహా భారత విపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో కలిసి ఈ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించింది.



## అప్పుడు కర్మభూమిలో, ఇప్పుడు జన్మభూమిలో సేవ.. సుజనా చౌదరి

: అప్పుడు కర్మభూమిలో సేవ చేసే అవకాశం లభిస్తే, ఇప్పుడు జన్మభూమిలో సేవ చేసుకునే అదృష్టం దక్కిందని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు మాజీ కేంద్రమంత్రి యలమంచిలి సత్యనారాయణ(సుజనా)చౌదరి తెలిపారు.



## క్రియేటివ్ గా ఆలోచించండి..

# విద్యార్థులతో డిప్యూటీ సీఎం పవన్

-స్వశక్తితో చదవండి

ఉన్నత శిఖరాలకు ఎదగండి

లింగ వివక్ష వద్దు

మీ సమస్యల్ని పరిష్కరిస్తా

కడప విద్యార్థులకు డిప్యూటీ సీఎం హామీ

కడప బ్యూరో) : ప్రతి ఒక్కరూ క్రియేటివ్ గా ఆలోచించాలని, స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యార్థులకు ఉద్బోధ చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. వివరాలు 2 లో

## క్రియేటివ్ గా ఆలోచించండి.. విద్యార్థులతో డిప్యూటీ సీఎం పవన్

-స్వశక్తితో చదవండి
ఉన్నత శిఖరాలకు ఎదగండి
లింగ వివక్ష వద్దు
మీ సమస్యల్ని పరిష్కరిస్తా
కడప విద్యార్థులకు డిప్యూటీ సీఎం హామీ

కడప బ్యూరో) : ప్రతి ఒక్కరూ క్రియేటివ్ గా ఆలోచించాలని, స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యార్థులకు ఉద్బోధ చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. 2014.. -19 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు రూ. 61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కడప ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారు కనుక ఈ ప్రాంతంలో ఇక సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నానని అయితే, కడపలో ఇంత నీటి సమస్య ఉందని అనుకోలేదని పవన్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సృజనాత్మకతను ప్రసంసించారు.

వెనుకపడిన సెక్షన్ విద్యార్థులతో మాటామంతీ పంచుకున్నారు. కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ లో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోకి ప్రవేశించగానే పదవ తరగతి విద్యార్థులు తయారు చేసిన రైల్వే రోప్ ఎలివేటర్ ప్రాజెక్ట్ ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. ప్రతి ఒక్కరూ సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో ప్రతి విద్యార్థిని పలకరించి విద్యార్థుల ప్రావీణ్యతను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఉన్న డిజిటల్ బోర్డును పరిశీలించారు. ప్రధానంగా రెజ్లింగ్, ఆర్చరీ, క్రికెట్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను అభినందించారు.

ఆటలకు సదుపాయాల్లేవు : విద్యార్థుల నిస్పృహ

ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. ప్రాక్టీస్ చేసుకునేందుకు సరైన క్రీడా పరికరాలు, వసతులు లేవని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా బాలికలకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెప్పారు. శిక్షణ క్యాంపులు కూడా నిర్వహించడం లేదన్నారు. దీనిపై స్పందించిన పవన్ ఎందుకలా జరుగుతోంది ?, బాలురు, బాలికలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి కదా? అంటూ ప్రశ్నించారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

%ప్రతి విద్యార్థికి ఆత్మీయ పలకరింపు%ొ.

%అనంతరం పింగళి వెంకయ్య బ్లాక్ 8వ తరగతి డి సెక్షన్ నందు విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి నుంచి మహాత్మా గాంధీ బ్లాకు ఆరవ తరగతి సి సెక్షన్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి బెంచ్ దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా విద్యార్థుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. చంద్రిక అనే విద్యార్థి వేసిన పవన్ కళ్యాణ్ పెన్సిల్ ఆర్ట్ ను ఆయనకు అందజేయగా, దానిపై సంతకం చేసి విద్యార్థికి ఇచ్చారు.

అయితే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం పవన్ ను చూసిన ఉత్సాహంతో ఆయన ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు ఎగబడ్డారు. అదేవిధంగా తరగతి గది బయట నుంచి జై పవన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, కేకలు వినిపించడంతో ఆయన తరగతి గదిలో కూర్చోలేక బయటకు వెళ్లారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన రంగోలి ముగ్గులను ఆయన పరిశీలించి వారితో సెల్ఫీలు దిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డు నందు సంతకం చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించండి.. డిప్యూటీ సీఎంకు వినతి%ొ

%20 ఏళ్లుగా పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్, మండల్ ఇన్ఫర్మేషన్ సిస్టం కోఆర్డినేటర్ లుగా పనిచేస్తున్నామని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు సీఎం పవన్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన పవన్ పరిశీలిస్తామని, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన డ్రగ్స్ రహిత సమాజం కోసం అనే వాల్ పోస్టర్లను పవన్ ఆవిష్కరించారు.

ఉప ముఖ్యమంత్రికి%ొ% ఘన స్వాగతం !

మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీట్ లో పాల్గొనేందుకు కడపకు వచ్చిన డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం లభించింది. శనివారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయన ఉదయం 11.00 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

## భారత్‌ను అస్థిరపరిచే కుట్ర

**జర్నలిస్టులు, రాహుల్‌తో కలిసి అమెరికా విదేశాంగశాఖ కుతంత్రం**

**అగ్రరాజ్యంపై బీజేపీ విమర్శలు**

**ఈ వ్యాఖ్యలు సరికాదు: అమెరికా**

న్యూఢిల్లీ, డిసెంబరు 7: అమెరికా విదేశాంగ శాఖపై బీజేపీ నిప్పులు చెరిగింది. భారతదేశాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని విమర్శలు గుప్పించింది. పరిశోధనాత్మక జర్నలిస్టులు సహా భారత విపక్ష నాయకుడు రాహుల్‌గాంధీతో కలిసి ఈ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించింది. ఈ విమర్శలు రాజకీయంగా పెను సంచలనానికి దారి తీశాయి. అమెరికా-భారత్‌ల మధ్య రెండు దశాబ్దాలుగా సుహృద్భావ సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతం అదానీ కేంద్రంగా అమెరికా దర్యాప్తు సంస్థ చేసిన ఆరోపణలు.. ప్రస్తుతం బీజేపీ చేసిన వ్యాఖ్యలు అందరినీ విస్మయానికి గురి చేశాయి. ఆర్గనైజ్డ్ క్రైం, కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్‌పీ) కథనాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ అదానీ గ్రూపుపై ఏకపక్షంగా విమర్శలు చేస్తోందని బీజేపీ దుయ్యబట్టింది. మోదీ ప్రభుత్వాన్ని అణిచివేయాలని భావిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేసింది. అదానీ గ్రూపుపై ఎఫ్‌బీఐ చేసిన లంచాల ఆరోపణలను బీజేపీ నిరాధారమైనవని కొట్టిపారేసింది.

అదేవిధంగా ఇజ్రాయెల్‌కు చెందిన పెగాసస్ స్పైవేర్ ద్వారా భారత ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారిని.. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లు దుయ్యబడుతున్నారన్న ఓసీసీఆర్‌పీ కథనాలను కూడా ఖండించింది. తాజాగా ఓసీసీఆర్‌పీ, 92ఏళ్ల జార్జ్ సొరోసలపై స్పందిస్తూ.. వీరికి అమెరికానే నేరుగా 50 శాతం నిధులు సమకూరుస్తోందని, ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా పేర్కొందని బీజేపీ తెలిపింది. 'ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు 'డీప్ స్టేట్' లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించింది. "ఈ మొత్తం వ్యవహారం వెనుక.. అమెరికా విదేశాంగ శాఖ అజెండా స్పష్టంగా కనిపిస్తోంది" అని బీజేపీ ఎక్స్‌లో పేర్కొంది. కాగా, బీజేపీ వ్యాఖ్యలపై అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి స్పందించారు. వృత్తిపరమైన అభివృద్ధి కోసం జర్నలిస్టులకు అమెరికా ప్రభుత్వం మద్దతిస్తుందని పేర్కొన్నారు. దీనర్థం.. ఆయా పత్రికల ఎడిటోరియల్ నిర్ణయాలను ప్రభావితం చేయడం కాదని తెలిపారు "భారత అధికార పార్టీ(బీజేపీ) ఇలాంటి ఆరోపణలు చేయడం మమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేసింది" అని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛకు పెద్దపీట వేస్తున్న దేశం తమదేనని తెలిపారు.

## విద్య ద్వారా సామాజిక మార్పు : మంత్రి లోకేష్

**త్వరలో మెగా డీఎస్సీ..**

**రాజకీయాలకు దూరంగా విద్యా వ్యవస్థ..**

**నాలుగేళ్లలో అన్ని పాఠశాలలను 4స్టార్ రేటింగ్..**

**చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం.**

బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. పిల్లలు, తల్లిదండ్రులను చూసిన తర్వాత తనకు స్కూల్ డేస్ గుర్తుకు వచ్చాయిని చెప్పారు. 'పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం' అని అన్నారు."ఇక మెగా పీటీఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుందన్నారు. ఒక వ్యవస్థ బాగుపడాలంటే.. అందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 45వేల పైచిలుకు పాఠశాలల్లో ఒకేరోజు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం ఒక చరిత్ర. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాపై పెట్టారు. గత అయిదేళ్లలో గాడితప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యత నాది.

ఇందులో భాగంగా రానున్న ఆరునెలల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డిఎస్సీ ద్వారా భర్తీచేస్తాం. ఎన్నో సవాళ్ల నడుమ విద్యాశాఖ మంత్రి బాధ్యతలు చేపట్టిన నేను చాలెంజ్ గా తీసుకుని వ్యవస్థను సరిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాను.

విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నానని లోకేష్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వ పథకాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ లాంటి మహనీయులు పేర్లు పెట్టాం. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నాను.

%తల్లిదండ్రులు తమ బిడ్డల పురోగతిని తెలుసుకుని లోపాలను సరిదిద్దుకోవడానికి వీలుగా హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేస్తున్నాము. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను 4స్టార్ రేటింగ్ చేర్చాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నాం.బాలబాలికలు సమానమేనన్న భావన కలిగించడంతోపాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు సలహాలతో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెడుతున్నాం. ఎపి మోడల్ విద్యావ్యవస్థను తయారు చేసేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమవంతు సహకారం అందించాల్సిందిగా కోరుతున్నాను. "అని మంత్రి లోకేష్ అన్నారు.

## అప్పుడు కర్మభూమిలో, ఇప్పుడు జన్మభూమిలో సేవ.. సుజనా చౌదరి

: అప్పుడు కర్మభూమిలో సేవ చేసే అవకాశం లభిస్తే, ఇప్పుడు జన్మభూమిలో సేవ చేసుకునే అదృష్టం దక్కిందని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు మాజీ కేంద్రమంత్రి యలమంచిలి సత్యనారాయణ(సుజనా)చౌదరి తెలిపారు. ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడైనా ఎక్కడైనా సేవా కార్యక్రమాలు చేయడంలో సుజనా ఫౌండేషన్ ముందు ఉంటుందని తెలిపారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గంలో మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

విజయవాడలోని విద్యాధారపురంలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రతిరోజు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే తొలి సారిగా కళాశాల విద్యార్థులకు బోజన పథకం ప్రవేశ పెట్టిన సుజనా చౌదరి శనివారం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో విద్యాన్నపూర్ణ పేరిట భోజన పథకం అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ%ొ% ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాట్లు తెలిపారు. ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్నికల సమయంలో సమస్యలు గుర్తించినట్లు చెప్పినా ఆయన గతంలో కాలేజీలో పిట్టగోడలు ఉండేవని, విద్యార్థులు పడిపోతారేమోనని భయం తనకు వేసిందన్నారు. వెంటనే సుజనా ఫౌండేషన్ ద్వారా పిట్టగోడలు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.

అలాగే భోజన పథకం సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్కాన్ సహకారంతో అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం గాంధీజీ మున్సిపల్ స్కూల్ లో సాయంత్రం విద్యార్థులకు సొంత నిధులతో స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో, కళాశాలల్లో పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకుంటారని, వారికి అవసరమైన సహాయ సహకారాలు తాను ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో కర్మభూమిలో పనిచేసినట్లు చెప్పిన ఆయన ఇపుడు జన్మభూమిలో సేవ చేసుకునే అదృష్టం దక్కిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరినుంచి బెస్ట్ గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. దుర్గగుడి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్న ఆయన ప్రణాళిక బద్ధంగా ఆలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. పేరెంట్ అండ్ టీచర్ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని, ప్రజలకు మేలు చేయడం,సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## పండగలా..! ఉత్సాహంగా పేరెంట్-టీచర్ మీటింగ్

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో సందడి వాతావరణం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు గులాబీ ఇచ్చి ఆహ్వానం. ఆహ్వానితులకు పూలు చల్లి వందనం. తల్లులకు ముగ్గుల పోటీలు. తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీ. విద్యార్థుల తల్లిదండ్రులతో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారుల మమేకం. పిల్లలతో కలిసి అంతా సహపంక్తి భోజనాలు. ఇవీ మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ సందర్భంగా పాఠశాలల్లో కనిపించిన దృశ్యాలు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఉత్సాహంగా.. పండుగ వాతావరణంలో జరిగాయి.

మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ సందర్భంగా శనివారం ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించారు. తరగతుల వారీగా విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు, పూర్వ విద్యార్థులు, దాతలు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొని విద్యార్థులతోనూ, తల్లిదండ్రులతోనూ మమేకమయ్యారు. పాఠశాలల్లో వసతులు, విద్యాప్రమాణాలు, మధ్యాహ్న బోజనాలు తదితర అంశాలపై చర్చించారు. బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, కడపలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

పీటీజీ విశేషాలు ఇవీ..

విశాఖ జిల్లా చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో 4,000 మంది విద్యార్థులు ఉండగా, సుమారు వెయ్యిమంది తల్లిదండ్రులు పేరెంట్-టీచర్ మీటింగ్‌కు హాజరయ్యారు.

విజయనగరం జిల్లా కేంద్రంలో మలిచర్ల(సుంకరిపేట) జడ్పీ హైస్కూల్‌లో తల్లిదండ్రులపై పూలు చల్లుతూ, గులాబీలు అందించి సమావేశానికి ఆహ్వానించారు.

కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల పాఠశాలకు ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

%కర్నూలులోని ఏ.క్యాంపు ఇందిరాగాంధీ మెమోరియల్ హైస్కూల్‌లో డ్రగ్స్ నివారణపై అవగాహన పోస్టర్లను మంత్రి టీజీ భరత్ ఆవిష్కరించారు.

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం జడ్పీ హైస్కూల్‌లో హెూంమంత్రి అనిత తన పక్కన కూర్చున్న తారా అనే విద్యార్థినికి అన్నం తినిపించి ఆత్మీయతను పంచారు.

నంద్యాల జిల్లా ఇల్లూరుకొత్తపేట జడ్పీ హైస్కూల్లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

పల్నాడు జిల్లాలోని 1,586 పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో 1,53,229 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, గుంటూరు జిల్లాలోని 1,061 పాఠశాలల్లో 55వేల మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నప్పుడు ఇక్కడే చదివా: ఫరూక్

నంద్యాల పట్టణంలోని కాదరబాద్ నరసింగరావు మెమోరియల్ మున్సిపల్ పాఠశాలలో మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ భావోద్వేగానికి గురయ్యారు. ఇదే పాఠశాలలో చదివిన ఆయన చిన్నప్పుడు చేసిన అల్లరిని గుర్తుచేసుకుంటూ.. స్నేహితులతో సరదాగా గడిపారు.తల్లిదండ్రులూ.. పిల్లల్ని గమనిస్తుండండి: అనిత

విద్యార్థుల తల్లిదండ్రులు గంజాయి విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెూంమంత్రి అనిత సూచించారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం జడ్పీ హైస్కూల్‌లో మెగా పీటీఎంలో ఆమె పాల్గొన్నారు. ఏడేళ్ల వయసున్న కుమారుడి స్కూల్ బ్యాగ్‌లో గంజాయి ఉందని ఓ తల్లి తనకు చెప్పారని, గంజాయిని చాక్లెట్ రూపంలోనూ అమ్ముతున్నారని తెలిపారు.

## కృష్ణమ్మ ఒడ్డున గానామృతం..



### త్యాగరాజ పంచరత్న కీర్తనలతో అలరించిన కళాకారులు.. మంత్రముగ్ధులైన ప్రేక్షకులు, అభినందించిన ప్రముఖులు.. వైభవంగా కొనసాగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం..

ఎన్టీఆర్ బ్యూరో ) : కృష్ణమ్మ ఒడ్డున పలువురు కళాకారులు కనకదుర్గమ్మకు గానామృతంతో నీరాజనాలు పట్టారు. త్యాగరాజ పంచరత్న కీర్తనలతో కళాకారులు అలరించారు. కృష్ణవేణి సంగీత నీరాజన పండుగ రెండవ రోజు దేవికృతులతో అత్యంత ఆనంద, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. విజయవాడలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పవిత్ర దుర్గాఘాట్‌లో శనివారం 25మందికి పైగా విజయవాడ కళాకారుల త్యాగరాజ పంచరత్నకీర్తనల ఆలాపనతో కర్ణాటక సంగీత గానామృతం ప్రవహించింది.

కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవంలో ఈ కార్యక్రమం, ప్రముఖ సంత కవి త్యాగరాజ స్వామి రాసిన శాశ్వత కృతులకు నివాళిగా, ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ప్రతిబింబిస్తూ ముగ్ధులను చేసింది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామారావు హాజరై, ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను మరింత పెంచారు. దుర్గాఘాట్ సేదతీరిన వాతావరణం ఈ గాన సమర్పణ ప్రేక్షకులకు సంగీత కళాకారులందరి హృదయాలను హత్తుకుంది కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవం భారతదేశం యొక్క వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి ఒక ఘనోత్సవం, సంప్రదాయ కళల అభివృద్ధికి టూరిజం మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని ప్రతిఫలిస్తోంది.

# కేజీబీవీ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు, డిసెంబరు 7 పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం భూమిపూజ చేశారు. దోనిముక్కల రోడ్డులో గల కేజీబీవీకి ప్రహరీ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో నిర్మాణానికి భూమిపూజ చేశారు. పూజ అనంతరం ఎమ్మెల్యే లాంఛనంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలలో బాలికలకు హాస్టల్ కూడా ఉన్నందున వారి భద్రత కోసం ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం నిధులను సమకూర్చిందని అన్నారు. జనసేన జిల్లా నాయకుడు వాసగిరి మణికంఠ, టీడీపీ నాయకులు బండారు ఆనంద్, బీఎస్ కృష్ణారెడ్డి, గుమ్మనూరు వెంకటేశులు, తలారి మస్తానప్ప, మహమ్మద్ ఖాజా, ఫజులు, ఫ్రూట్ మస్తాన తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి





**-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి**

**మహానంది, డిసెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్)**

ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలంలోని, మసీదుపురం, సీతారామపురం, గోపవరం, గాజులపల్లి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు. ఈ పథకం 2023-24 సంవత్సరం నుండి 2026-2027 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, పీఎం సూర్య ఘర్ యోజన స్కీం అఫీషియల్ వెబ్సైట్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారుని పేరు మీద ఉండాలని, విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ఇంటిపై ఏర్పాటు చేసుకునే, సోలార్ సిస్టం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ లో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చని, మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి 2.20 లక్షలు ఖర్చు అవుతుందని 78 వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక కిలో వాట్ నుండి 10 కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం మాత్రం మూడు కిలోవాట్లకు మించి చేసుకున్న సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న గరిష్టంగా 78,000 మాత్రమే సబ్సిడీ వినియోగదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇంటి పైకప్పులపై సౌర పలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలన్నారు. సొంత గృహం కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ల, లైన్మెన్ సుబ్రహ్మణ్యం,విద్యుత్ సిబ్బంది శంకర్, పార్థు, శేఖర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధంలో మరణించిన అమరవీరులు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం.



## ఫ్లాగ్ డే ఫండ్ కోసం విరాళం అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబర్ 07, రిపబ్లిక్ న్యూస్ ::**

యుద్ధంలో మరణించిన అమరవీరులు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఫ్లాగ్ డే ఫండ్ కోసం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ దళాల అమరవీరుల గౌరవార్థం ప్రతి ఏటా డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహిస్తారన్నారు.

కన్నవారికి, ఉన్న ఊరికి దూరంగా ఉంటూ, మాతృభూమి రక్షణకు నిరంతరం సేవలందించేది సైనికులే అని కలెక్టర్ పేర్కొన్నారు. శత్రుసైన్యం భారత భూ భాగంలో అడుగు పెట్టకుండా తమ ప్రాణాలు పణంగా పెడతారని, దేశం కోసం ఇంత చేసిన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రిసాయుధ దళాల సేవలు కీలకమని, దేశ సేవలో వీర జవానుల సేవలు మరువలేనివన్నారు.యుద్ధంలో మరణించిన సైనికులు, మాజీ సైనికుల సంక్షేమార్థము ఏర్పాటు చేసిన ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్. ఆర్. రత్న రూత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువులు భావితరాలకు మార్గదర్శకులు. తాసిల్దార్.

**పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం సర్పంచ్ జైపాల్.**

**సెల్, టీవీకి విద్యార్థులను దూరంగా ఉంచడం తల్లిదండ్రుల బాధ్యత...హెచ్ఎం.**

**మండలంలో ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం.**



**వెలుగోడు డిసెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

గురువులు భావితరాలకు మార్గదర్శకులని తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం నాడు ప్రభుత్వ ఉత్తర్వులతో మండల వ్యాప్తంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా మీటింగ్ ను ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెలుగోడు జిల్లా పరిషత్ లో పాఠశాలలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ వేల్పుల జయపాల్ ,తాసిల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎస్ ఐ విష్ణు నారాయణ లు పాల్గొన్నారు.

సర్పంచ్ జయపాల్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని, విద్యతోనే సామాజిక పురోగతి జరుగుతుందని, ఉపాధ్యాయులు జాతి నిర్మాణానికి మార్గదర్శకులని, ఉపాధ్యాయులు అందించే చక్కటి విద్యను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ హెగ్డే మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు తమ బిడ్డలను సెల్లు టీవీకి దూరంగా ఉంచాలన్నారు .అదేవిధంగా చెడు వ్యసనాలకు, అసాంఘి కార్యక్రమాలకు మాదకద్రవలకు, సైబర్ క్రైమ్ కు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఖాదర్ బాషా టిడిపి నాయకులు అమీర్ హంజా ఖలీల్ ఉల్లా ఖాన్ ,హితాయత్ అలీ ఖాన్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు . సుల్తాన్ మొహిద్దిన్ ,నసురుల్లా ఖాన్, జయరామిరెడ్డి, శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.



# రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం విద్యా హబ్ గా అభివృద్ధి

**విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**నంద్యాల డిసెంబర్ 7( రిపబ్లిక్ న్యూస్)::-**



రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని విద్యా హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందని లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు.శనివారం నంద్యాల పట్టణంలో మూలానపేటలో ఉన్న మున్సిపల్ ఉర్దూ గర్ల్స్ హై స్కూల్ పేరెంట్స్ , టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ గారు మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, బట్టలు, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సారించి తన పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో భారత దేశంలోనే మన రాష్ట్రం విద్యాభివృద్ధిలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగే విధంగా రాష్ట్రాన్ని విద్య హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉమ్మడి కర్నూలు జిల్లా సబిహ పర్వీన్ గారు ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి.

**బేతంచెర్ల, డిసెంబర్ 07, రిపబ్లిక్ న్యూస్ ::**









విజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి సమాజంలో మంచి గౌరవప్రదమైన స్థాయిలో ఉండేలా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. అకడమిక్ విద్యతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికి తీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. వార్షిక పాఠ్యాంశాలలో ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధమయ్యే రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయాలన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారు, పాఠ్యాంశాలు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు మరింత పరిణితి చెందేందుకు, ప్రోత్సహించేందుకు అవసరమైన అంశాలను విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అభ్యాసన సామర్థ్యాలు, క్రీడలు, విద్యార్థులకు ఆసక్తి వున్న అంశాలను గుర్తించి భవిష్యత్తులో ఏ విధంగా మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తమవుతోనే పిల్లల భవిష్యత్తు చక్కగా దిద్దబడుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు, విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఏ విధంగా ఉన్నారనే అంశాలపై ప్రభుత్వం ర్యాంకింగ్ ఇవ్వనుందని కలెక్టర్ తెలిపారు. 20 మంది క్వాలిఫై టీచర్లు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 398 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని... ఈ పాఠశాలలో చదివే పిల్లలకి మంచి ఫౌండేషన్ ఉంటుందని తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీల వ్యసనానికి గురవుతున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్న తరుణంలో పిల్లల భవిష్యత్తు గుర్తించి పిల్లల్లో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయులపై వుందన్నారు. సమాజంలో గౌరవింపబడాలంటే 5 వ కారాలతో కూడిన ప్రవర్తన ఉండాలని సూచించారు. వస్త్రేనా వపుషా వాచా విద్య యా వినయైన చ వ కారైహి పంచ బి ర్యుక్తః న రో భవతి పండితః అనగా ఒక వ్యక్తి సమాజంలో గౌరవించబడాలంటే వస్త్రధారణ ఇతరులకు ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు, పాజిటివ్ ఆలోచనలతో కూడిన ఆలోచన, అర్థవంతంగా నేర్చుకున్న విద్య, వినయ విధేయతలతో కూడిన సత్ప్రవర్తన కలిగి ఉండి, మంచి ఆహారం తీసుకొనుట ద్వారా చక్కటి ఆరోగ్యం ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని కలెక్టర్ శ్లోక రూపంలో వివరించారు. అన్ని పాఠశాలల్లో పిల్లల ఆరోగ్యం పై స్క్రీనింగ్ టెస్ట్ కూడా నిర్వహించి అవసరమైన మందుల సరఫరా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి కలెక్టర్ సహపంక్తి శుభదిన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మల్లికార్జున, గ్రామ సర్పంచ్ రాజు, మండల కన్వీనర్ పాఠశాల పూర్వ విద్యార్థి ఎల్లా నాగయ్య, ఎంపీటీసీ వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్- టీచర్స్ ఆత్మీయ సమావేశం

**అంగరంగ వైభవంగా ఆదర్శ పాఠశాలలో మరియు పాములపాడు మండలంలోని అన్ని జడ్పీ హైస్కూల్లో, అన్ని ఎంపీయుపి పాఠశాలలలో, అన్ని ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్- టీచర్స్ ఆత్మీయ సమావేశం**

**పాములపాడు డిసెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్):-**

పాములపాడు మండలంలోని, ఆదర్శ పాఠశాలలో, మరియు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో, ఎంపీయుపి పాఠశాలలలో, అన్ని ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్- టీచర్స్ ల ఆత్మీయ సమావేశాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు మండల అధికారులు తహసిల్దార్- సుభద్రమ్మ, ఎస్సై-కె.సురేష్ బాబు, మండల స్పెషల్ ఆఫీసర్- రాజు, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, ఆత్మకూరు గవర్నమెంట్ కళాశాలలో పనిచేసి రిటైర్మెంట్ ఫిజికల్ డైరెక్టర్-శివలక్ష్మిరెడ్డి, పాఠశాల పిఎంసి కమిటీ చైర్మన్ వేణుగోపాల్ , వైస్ చైర్మన్ ఝాన్సీరాణి , కో ఆప్టెడ్ సభ్యులు జాల.రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్- కె.సురేష్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. నేటి సమాజంలో సైబర్ క్రైమ్ వలన ఎలాంటి మోసాలు జరుగుతున్నాయనే విషయాల్ని ఉదాహరణలతో వివరిస్తూ తల్లిదండ్రులకు బలమైన సందేశాన్ని అందించారు. అలాగే తహసిల్దార్- సుభద్రమ్మ, జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంపీడీవో- ఏం.చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య ఉండాల్సిన సత్సంబంధాలను వివరించడం జరిగింది. చివరిగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర మాట్లాడుతూ పాఠశాల నుండి ఇంటికి వెళ్లిన తర్వాత పిల్లలను ఎలా చదివించాలో, వారి పట్ల ఎలాంటి జాగ్రత్తలు వహించాలో సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు మెగా పేరెంట్ టీచర్ ప్రతిజ్ఞ తల్లిదండ్రుల చేత చదివించడం జరిగింది. ఈ అద్భుతమైన కార్యక్రమానికి పేరెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. పాల్గొన్న అందరికీ రుచికరమైన భోజనాలు అందించడంతోపాటు ముగ్గుల పోటీలు, థగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులైన ఫిజికల్ డైరెక్టర్- శివ లక్ష్మారెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు, తహసిల్దార్- సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్ లకు పాఠశాలల నిర్వహకులు శాలువాలు కప్పి, పూల భోగేలో చేతికిచ్చి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎస్ఓ- రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది సిహెచ్ఓ- అన్నమ్మ, ఏఎన్ఎం-పుల్లమ్మ, ఎంపీయుపి ఉర్దూ స్కూల్ హెచ్ఎం- బద్రునిసా బేగం, ఉపాధ్యాయులు నిజాముద్దీన్, పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం- బి. గోపాల్ ఉపాధ్యాయులు దామరేకుల.రవి, రాంప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కె.రాజశేఖర్, ద్రాక్షాయిని భాయి, విజయలక్ష్మి, శివ నాగలక్ష్మి, సాయిరాం, సుబ్బ నాయక్, స్వామి శేఖర్, శ్రీనివాసులు, రవీంద్రనాయుడు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్,రామ్మూర్తి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల. అబ్రహం, కలబండి.బాలస్వామి, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



### ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల

# మధ్య బలమైన బంధం కోసమే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్






**-జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

**డా.అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ లో ఉల్లాసభరిత వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్**

**కర్నూలు, డిసెంబర్ 7, రిపబ్లిక్ న్యూస్ ::**

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య బలమైన బంధం ఏర్పరచి, తద్వారా విద్యార్థుల్లో వికాసం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుపుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. నగరంలోని కంట్రోల్ రూమ్ సమీపంలో ఉన్న డా.అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1443 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుపుకుంటున్నామన్నారు..విద్యా వ్యవస్థలో సంస్కరణలను తీసుకురావాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి సంకల్పించారని కలెక్టర్ తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా విద్యార్థుల్లో వికాసం, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యం అని కలెక్టర్ తెలిపారు. తాను కర్నూలులోనే చదువుకున్నందువల్ల తమ పాఠశాలకు రావాలని చాలా మంది ఆహ్వానించారని, అయితే డా.అబ్దుల్ కలాం స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల గురించి మంచిగా వినడం వల్ల ఈ స్కూల్ కు వచ్చానని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులు నిబద్ధత, అంకిత భావంతో విద్యార్థుల కోసం పని చేస్తే తల్లిదండ్రులకు ఒక నమ్మకం, భరోసా కలుగుతుందన్నారు. అలాంటి నమ్మకాన్ని, భరోసాను డా.అబ్దుల్ కలాం స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కల్పిస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు.. శ్రమ అయినప్పటికీ విద్యార్థుల కోసం అదనంగా స్టడీ అవర్స్ నిర్వహించడంతోపాటు న్యుమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ వంటి అంశాలతో ప్రత్యేకమైన బుక్ లెట్స్ రూపొందించి విద్యార్థుల్లో లాజికల్ థింకింగ్ పెరిగేలా నైపుణ్యాలు ఇస్తున్నారని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయడం వల్లే ఈ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.. ఈ రకమైన ప్రయత్నాలు అన్ని పాఠశాలల్లో జరగాలని కలెక్టర్ సూచించారు..విద్యార్థుల భవిష్యత్ కోసం పనిచేసే ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల తనకు విద్యను బోధించిన ఉపాధ్యాయున్ని చూసి చాలా సంతోషించానని, అలాగే తాను చదువుకున్న స్కూల్ కు వెళితే తనకు ఎంతో ఆనందం కలిగిందని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.

మూడొంతుల సమయం పిల్లవాడు స్కూల్ లోనే గడుపుతాడని, అందువల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య బలమైన బంధం ఉంటుందన్నారు..

ఉపాధ్యాయులు తన పిల్లల కంటే ఎక్కువ సమయం విద్యార్థులతోనే గడుపుతారన్నారు. తమ పిల్లల్లాగే విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాలెడ్జ్, అండర్స్టాండింగ్, అప్లికేషన్, స్కిల్స్ ఈ నాలుగు విషయాలను టీచర్ లు పాటిస్తే, పిల్లల విద్యాభివృద్ధి గణనీయంగా జరుగుతుందన్నారు. పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని, ఆరోగ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని కలెక్టర్ సూచించారు. ఈ పాఠశాలకు పీఈటీ ని నియమిస్తామని, పాఠశాల భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు పొందిన పాఠశాలగా ఈ పాఠశాల జిల్లాకు గుర్తింపు తెచ్చిందన్నారు..మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను జిల్లా అంతటా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని, ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు విద్యాభివృద్ధిలో భాగం కావడం సంతోషకరమని తెలిపారు..

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి) ఛైర్మన్ గౌసియా మాట్లాడుతూ ఈ పాఠశాలకు వరుసగా మూడు సార్లు బెస్ట్ అకడమిక్ పాఠశాలగా అవార్డులు వచ్చాయని, ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఈ పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పు వచ్చాయన్నారు.. ఈ పాఠశాలలో ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతోందని తెలిపారు.

టు టౌన్ సిఐ సృజన్ కుమార్ మాదకద్రవ్యాల నివారణకు పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెడ్ మాస్టర్ విజయలక్ష్మి పాఠశాల విద్యాభివృద్ధి నివేదికను చదివి వినిపించారు.. ఉపాధ్యాయురాలు కృపావతి విద్యార్థులను ఇంటి వద్ద ఎలా చూసుకోవాలో వివరించారు..అదే విధంగా పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాలతో వారికున్న అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**మ్యాథ్స్ లో మ్యాజిక్ ట్రిక్స్ బోధించిన కలెక్టర్**

పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ లో కలెక్టర్ మ్యాజిక్ ట్రిక్స్ నేర్పించారు. ఒక విద్యార్థి తో నాలుగంకెల సంఖ్య చెప్పమని కలెక్టర్ ఆ సంఖ్యను బోర్డు మీద రాశారు. ఆ సంఖ్య పైన కలెక్టర్ ఐదంకెల సంఖ్య రాశారు. తదుపరి నలుగురు విద్యార్థులతో నాలుగంకెల సంఖ్యలు చెప్పమని, వాటిని బోర్డుపై రాసి కూడిక చేశారు. ఈ సంఖ్య తొలుత కలెక్టర్ రాసిన ఐదంకెల సంఖ్య కు సమానం కావడంతో విద్యార్థులు ఆశ్చర్యానికి గురి అయ్యారు.. ఇలా ట్రిక్స్ తో బోధన జరగడం వల్ల విద్యార్థులు పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కోగలరని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

పాఠశాలలో తల్లిదండ్రులతో పాటు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేసారు. భోజనం రుచి,నాణ్యత గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల తండ్రులు టగ్ ఆఫ్ వార్, తల్లులు రంగోలి పోటీల్లో పాల్గొన్నారు..కలెక్టర్ ఈ కార్యక్రమాలను తిలకించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ కొత్త ఆశతో మొదలు పెట్టండి, మత్తుకు దూరంగా ఉండండి



**డ్రగ్స్ వద్దు బ్రో, ఇది నీ జీవిత నినాదం కావాలి**
**విద్యార్థులుగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి, మీ భవిష్యత్తు ప్రకాశవంతంగా మార్చుకోండి**
**నంద్యాల టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి**




నంద్యాల క్రైం, డిసెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించే "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మెగా టీచర్స్-పేరెంట్ సమావేశహాలు నిర్వహిస్తున్న తరుణంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల టౌన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి శనివారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మున్సిపల్ హై స్కూల్ పాల్గొని విధ్యార్తిని,విధ్యార్థులకు గంజాయి,డ్రగ్స్ మాదక ద్రవ్యాల మొదలగు వాటి వలన కలిగే అనర్థాలను గురించి ఆనారోగ్య సమస్యలను గురించి వివరంగా వివరించారు. ఈ సందర్భంగా టౌన్ డీఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి విషపదార్థాలు మన భవిష్యత్తును నాశనం చేస్తాయి. అందుకే, సమాజంలో ప్రతి ఒక్కరు ఈ సమస్యను ఎదుర్కోవడానికి బాధ్యత వహించాలి. ముఖ్యంగా విద్యార్థులపై డ్రగ్స్ కలిగించే ప్రభావం, దీని వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి వచ్చే నష్టాలు గురించి ప్రత్యేకంగా వివరించారు. యువత దేశ భవిష్యత్. డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలు వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి, వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే కుటుంబం, పాఠశాల, సమాజం మూడు స్థాయిల్లో కూడా అవగాహన ఉండాలని, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే డ్రగ్స్ విస్తరణను అడ్డుకోవచ్చు. మన పిల్లలు మన బాధ్యత అని తెలియజేశారు.



# రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు.. పాఠశాలల నుండే ప్రారంభం: మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాలలో తను చదువుకున్న స్కూల్ లోనే మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మంత్రి.. పూర్వ విద్యార్థులతో కలిసి .. పెద్ద మున్సిపల్ హైస్కూల్ లో సందడి చేసిన మంత్రి ఫరూక్**

**నంద్యాల డిసెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)::**

రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం అవుతాయని.. అలాంటీ చదువు ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

పట్టణం గుర్రాల పేట నందు ఉన్న కాదర్ బాద్ నరసింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం ఉదయం పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఫరూక్ కు హర్షధ్వానాల మధ్య విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కు కరచాలణం ఇచ్చేందుకు విద్యార్థినిలు పోటీపడ్డారు. తల్లితండ్రులకు నమస్కరిస్తూ, విద్యార్థులకు అభివాదాలు చేసిన మంత్రి ఫరూక్ .. పాఠశాల పూర్వ విద్యార్థులైన డాక్టర్ సహదేవుడు , వెంకటేశ్వర్లు , మిద్దె ఉసేని , సభకు పరిచయం చేసి సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముందుగా తల్లిదండ్రుల చేత.. ప్రతిజ్ఞ చేయించిన అధ్యాపకులు, పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అలాగే మంత్రి ఎన్ఎండి ఫరూక్ మీటింగ్ కి ముందు పాఠశాలను సందర్శించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు నేను చదువుకున్న పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని నా చిన్ననాటి జ్ఞాపకాలు నాకు గుర్తుకొస్తున్నాయని మంత్రి ఫరూక్ తెలిపారు .

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మనందరం కూడా మారాలని, ఆడపిల్లలను తక్కువ చేసి చూసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. ఆడపిల్లలు జీవితంలో ఎలాంటి పరిస్థితులైనానైనా ఎదుర్కొని, చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి చెరుకునెలా అధ్యాపకులు, తల్లిదండ్రులు తీర్చిదిద్దుతూ.. వారిని ప్రోత్సహించాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

**డ్రగ్స్ వద్దు బ్రో : ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్**

అలాగే జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా మేము ముందుకు వెళ్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు అదే విధంగా . మత్తు వలన ఏది చెడు ఏది మంచి తెలుసుకునే సిచువేషన్ లో ఉండలేరని మత్తు వ్యసనం వల్ల ఎవరైనా మంచి చెప్పిన వారి మీదనే తిరగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని .. మత్తు వలన ఆరోగ్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింటుందన్నారు . ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినిలను ఇబ్బంది పెడితే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని తెలియజేశారు . అందరికీ డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తూ ఉన్నామని అందరిలో మార్పు రావాలని అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు . డ్రగ్స్ , మత్తు పదార్థాల గురించి ఎవరికైనా ఏమన్నా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి వెంటనే తెలియజేయాలన్నారు .. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది

మెగా పేరెంట్స్ ఉపాద్యాయుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , ఎంఈఓ , హెచ్ఎం , ఉర్దూ డిఐ , వన్ టౌన్ , ట్రాఫిక్ సిఐలు , వైద్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు పాఠశాల అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం





**మాదకద్రవ్యాలు తీవ్రమైన ఆనారోగ్య సమస్యలు రావడంతో పాటు మరణానికి కూడా దారితీయవచ్చు**
**మనమందరం కలిసి రేపటి మాదక ద్రవ్య రహిత నవ సమాజం కోసం కృషి చేద్దాం..పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దాం**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైం, డిసెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ నందు జరిగిన సమావేశం నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో"అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను గురించి ఆరోగ్య సమస్యలను గురించి వివరంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అనే ఒక మంచి ప్రోగ్రాం నిర్వహించడం చాలా సంతోషించవలసిన విషయం. ఈ విధంగా ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు సమన్వయం ఏర్పడుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలు చదువు ప్రవర్తనను తెలుసుకునేందుకు ఒక మంచి అవకాశం కల్గుతుంది. ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు వాడకం జరుగుతుందని వీటి వినియోగం వలన అనేక అనర్థాలు దుష్ప్రభావాలు సమస్యలు తలెత్తుతాయని ముఖ్యమంగా గుండెకళ్ళు ఇతర ముఖ్య అవయవాలకు హాని కల్గుతుంది. మాదక ద్రవ్యల వలన మానసిక సమస్యలు ఏర్పడి డిప్రషన్ మరియు నేర పవృత్తి వైపు వెళ్లి నేరాలకు పాల్పడడం జరుగుతుందని, తద్వారా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. ఇలాంటి గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. మీ పిల్లలు ఎవరితో మాట్లాడుతున్నారో? ఏం చేస్తున్నారు?ఎక్కడికి వెళ్తున్నారు ?అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని, చెడు వ్యసనాలకు ,చెడు స్నేహానికి దూరంగా ఉండి మంచి వ్యక్తులతో స్నేహం చేసి ఉన్నత విద్యాను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## మహానంది పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ సమావేశం...



**ముఖ్యఅతిథిగా శ్రీశైలం ఐటీడీఏ ఆఫీసర్ కె. వెంకట శివ ప్రసాద్....**

**మహానంది, డిసెంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**

మహానంది మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ శ్రీశైలం కే వెంకట శివ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు ఆహ్లాదకరంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు పాఠశాల క్రీడా ఆవరణంలో యజమాన్యం ఆధ్వర్యంలో తగాపర్ మరియు ముగ్గుల పోటీలు వివిధ క్రీడా అంశంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వీటిలో పేరెంట్స్ మీటింగ్ సమావేశం వచ్చినటువంటి తల్లిదండ్రులకు క్రీడాంశంలో మొదటి బహుమతి రెండో బహుమతి ఐ టి డి ఏ ఆఫీసర్ వెంకట శివ ప్రసాద్ చేతుల మీదుగా తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం పాల్గొని పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

## కాగిత ఎంపిటిసి ఆకేటి గోవిందరావుకు ఘన సన్మానం



న్యాయం పూడి ఎంపీపీ పాఠశాలలోఘనంగా మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

సమృద్ధి నీటి సరఫరా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిజాతీయ అవార్డుకు ఎంపిక న్యాయంపూడిలోగ్రామస్తుల సంబరాలుఅక్షర విజేత నక్కపల్లి :

మండలంలోనికాగిత ఎంపిటిసి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకెట్ గోవిందరావును గ్రామ పెద్దలు సహా ఆ గ్రామంలోనిఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సహాసభ్యులు,తల్లితండ్రులుపిల్లల పలువురు

శాలువాతో ఘనంగా సన్మానించారు.ప్రభుత్వం అన్ని పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా న్యాయంపూడిలో గల ఎంపీపీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో

శనివారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంపిటిసి గోవిందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సమృద్ధి నీటి సరఫరా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచినన్యాయం పూడి గ్రామ పంచాయతీ దీన్ దయాల్ ఉపాధ్యాయ శతత్ వికాస్ పురస్కారానికిఎంపికైన విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం కాగిత ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు న్యాయం పూడి పంచాయతీకి అందించిన అవిరళ సేవలు నేపథ్యంలో ఆ గ్రామం ఉత్తమ అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా న్యాయంపూడి ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సహాస్కూల్ కమిటీ సభ్యులు,తల్లితండ్రులువిద్యార్థులు సహా గ్రామస్తులు హర్షణ వ్యక్తులు చేశారు. ఆ పంచాయతీకి ఈ అవార్డు లభించడానికి కీలక భూమికి పోషించిన ఎంపీటీసీ గోవిందరావును గ్రామస్తులు సహా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాలఅభివృద్ధి కమిటీ సభ్యులు,తల్లిదండ్రులు పలువురు ఎంపిటిసి గోవిందరావును శాలువాతో ఘనంగా సత్కరించారు.

## భీమవరం డి.ఎన్.ఆర్ అటానమస్ కళాశాలకు గుర్తింపు...



**భీమవరం:**

భీమవరం నుండి అనేక దశాబ్దాలుగా దేశంలో అన్ని రంగాలలో ఎందరో ప్రముఖుల ను అందించిన ఘన చరిత్ర ఉన్న దంతులూరి నారాయణ రాజు కళాశాలకు %చీూూజ% బెంగుళూరు వారు %ూూ%ం గుర్తిం పు లభించింది. ప్రతిష్టాత్మక దంతులూరి నారాయణ రాజు కళాశాల (అటానమస్ ) కు నాల్గవ సైకిల్ క్రింద %చీూూజ%, బెంగుళూరు వారు %ూూ%ం గ్రేడును ఇవ్వడం జరిగింది.ఈ నవంబ ర్ నెల 28 మరియు 29 తేదీల లో బెంగుళూరు కు చెందిన న్యాక్ పీర్ టీం కళాశాలను సందర్శించి ఈ గౌరవం ప్రకటిం చిన నేపథ్యంలో నేడు, శనివా రం ఏర్పాట్లు చేసిన మీడియా సమావేశంలో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు గోకరాజు నర సింహరాజు, కార్యదర్శి, గాది రాజు బాబు, వైస్ ప్రసిడెంట్ గోకరాజు పాండురంగ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. రామకృష్ణంరాజు మాట్లా డూతూ.. భారత్ స్వాతంత్ర్యా నికి ముందే 1945 సంవత్సరం లో ఏర్పాటు చేసిన ఈ కళాశాల నాటి నుండి నేటి వరకూ శాఖోపశాఖలుగా విస్తరించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యంగా లాభాపేక్ష లేకుండా ముందుకు సాగుతుందని అన్నారు. రు. రాష్ట్రంలో ని వివిధ జిల్లాల వారికి సహితం తక్కువ ఖర్చు తో ఉన్నత విద్య ను అందిస్తు న్నామని ఫీజుల రాయితీని అదేవిధంగా దివ్యాంగులకు ఫీజుల మినహాయింపును ఇస్తున్నామని అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు నేటి టెక్నాలజీలకు అవసరమైన అనేక ఆధునిక కోర్సులను ప్రవేశ పెడుతున్నామని, విద్యార్థుల చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వివిధ ప్రఖ్యాత కంపెనీల యాజమా న్యాలతో సంప్రదించి ఎప్పటిక ప్పుడు క్యాంపస్ ఎంపికలు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నామని తెలియజేసారు.

## కప్పట్రాళ్ళ గ్రామంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన....

# ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, ఎస్పీ జి. బిందు మాధవ్





**-కప్పట్రాళ్ళ గ్రామం ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలి.**

**- పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి...గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి.**

**- దేవనకొండ మండలం, కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలలో " మెగా టీచర్స్ పేరెంట్ " మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ... ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ .**

**డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే మన లక్ష్యం... సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదాం.**

**- డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి.**

**డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.**

**కర్నూలు, డిసెంబర్ 7, రిపబ్లిక్ న్యూస్ ::**

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ లు పిలుపునిచ్చారు. శనివారం దేవనకొండ మండలం , కప్పట్రాళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో " మెగా టీచర్స్ పేరెంట్ " మీటింగ్ నిర్వహించారు.

ఈగల్ ఐజి , కర్నూలు జిల్లా ఎస్పీ, ఈగల్ ఎస్పీ లు ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా " మెగా టీచర్స్ పేరెంట్ " మీటింగ్ కార్యక్రమాన్ని ఈ రోజు 40 వేల పాఠశాలలో చేస్తుందన్నారు. సుమారు కోటి మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. కప్పట్రాళ్ళ గ్రామం ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలన్నారు. గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలంటే పిల్లల తోనే సాధ్యమన్నారు. 2015 లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలను దత్తత తీసుకోవాలని పిలుపు నిచ్చారన్నారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పూర్వపు కర్నూలు ఎస్పీ గా పని చేసే సమయంలో కప్పట్రాళ్ళ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందన్నారు.

దత్తత తీసుకున్న తర్వాత ఈ గ్రామం మా కుటుంబం లో భాగమయిందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ ఎక్కడ ఉండకూడదని ఒక క్యాబినేట్ సబ్ కమిటిని ఏర్పాటు చేశారన్నారు. పిల్లల భవిష్యత్తు



బాగుండాలని వారి ఆదేశాల మేరకు విద్యార్థులతో కలిసి ఈ క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్దులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుశాఖ కూడా భాగం కావాలని ఎడ్యుకేషన్ మినిష్టర్ నారా లోకేష్ సూచించారన్నారు. ఆ క్యాంపెయిన్ కార్యక్రమమే డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమమన్నారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్దులు చదువుకోవాలి, సాధించాలంటే ఎక్కడ ఉన్నా సాధించవచ్చున్నారు. పుస్తకాలు బాగా చదవాలన్నారు. 10 వ తరగతిలో 100 శాతం ఫలితాలు ఈ స్కూల్ విద్యార్థులు సాధించాలన్నారు.

కుటుంబాలు గుంటూరు, తెలంగాణ ఎక్కడికైనా వలస వెళితే వారి కుటుంబాల పిల్లల కొరకు సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ సహాకారంతో హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కప్పట్రాళ్ళ గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఒకే తాటి పై ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ ఆ క్యాంపెయిన్ లో పాల్గొని పోలీసు పరంగా డ్రగ్స్ అనర్థాలపై అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కప్పట్రాళ్ళ గ్రామంలో పిల్లలు అందరూ చక్కగా చదువుతున్నారన్నారు. ఇక్కడ లైబ్రరీ ఉండడంతో గొప్ప వ్యక్తుల పుస్తకాలు చదివితే అవి మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.





ఐజి ఆకే రవికృష్ణ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ళ గ్రామానికి వస్తుండడంతో గ్రామ ప్రజలు అందరూ ఎంతో సంతోషంగా ఉండడం కనిపించిందన్నారు.

ఇలాంటి గ్రామ దత్తత కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని సర్వీస్ లో ఇలాంటివి చేస్తామన్నారు.

రాష్ట్రంలో ఈరోజు నుండీ డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభమయ్యిందన్నారు.

ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ విస్తరించడంలో కీలకపాత్ర పోషించే ఫెడ్లర్స్, ట్రాన్సుపోర్టర్స్, కంజూమర్స్ పై దృష్టిపెట్టి నియంత్రించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు.

ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు.

వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ఈ గల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ లు కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల విద్యార్దులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు.

అనంతరం న్యూట్రి గార్డెన్ ఆవిష్కరణ చేశారు.

నూతన వధూవరులకు సంప్రదాయ పద్దతిలో వడి బియ్యంతో పోసి పట్టు వస్త్రాలను వధూ వరులకు అందజేశారు. గ్రామంలోని ముద్రాయిని చెరువు కుంట యొక్క పూడిక, సుందరీకరణ కు భూమి పూజ చేశారు. గ్రామంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలోని ఉద్యాన వన పండ్లతోటలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు, తానా సంస్థ పొట్లూరి రవి , వాల్మికి సంఘం స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ , పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , దేవనకొండ సిఐ వంశీనాథ్, ఎంపిటిసి రూపమ్మ, అవోపా నాగేశ్వరరావు, సర్పంచ్ చెన్నమ నాయుడు , కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి, దేవి యాడ్స్ విజయభాస్కర్, వ్యవసాయ అధికారి అక్బర్ భాషా, గ్రామా జ్యోతి కోఆర్డినేటర్ నారాయణ , కోరమాండల్ ఫర్టీ లైజర్ ప్రతినిధులు, కప్పట్రాళ్ళ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్దులు ఉన్నారు.

